తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
01 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :

## జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 31(జనం సాక్షి): స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని, అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గతేడాది జయంతి వేడుకలను ఎలా నిర్వహించారో ఈ సారి అలాగే నిర్వహించాలని ఏర్పాట్లలో ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండాచూడాలన్నారు. ప్రభుత్వ పరంగా అధికారి కంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఈ నెల 5న జిల్లా కలెక్టరేట్‌లోనే నిర్వహిస్తామని, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. కాగా సమావేశంలో పాల్గొన్న పలువురు దళిత సంఘాల సభ్యులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. గతంలో విగ్రహ ఏర్పాటు కు మున్సిపల్ లో కౌన్సిల్ తీర్మానం కూడా చేయడం జరిగిందని వారు తెలపగా, పట్టణంలోని ఎర్రగుట్ట వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు మిగతా6లో

### పాఠశాల దశ నుంచే
# లక్ష్యం నిర్దేశించుకోవాలి

**మంత్రి వాకిటి శ్రీహరి**




వనపర్తి బ్యూరో మార్చ్ 31 జనంసాక్షి విద్యార్థులు పాఠశాల దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించే దిశగా శ్రమించాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన "విజ్ఞాన వైభవం--2026" కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 51 స్టాల్స్ లో విద్యార్థులు ప్రదర్శించిన 741 శాస్త్రీయ ప్రదర్శనలు, వినూత్న ఆవిష్కరణలను అతిథులు



పరిశీలించి అభినంది ంచారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించే దిశగా శ్రమించాలని సూచించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించిన వారికి జీవితంలో ఉన్నత స్థానాలు దక్కుతాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకొని క్రమశిక్షణతో చదివి జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ అనేది ముఖ్యమని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా అందులో అత్యుత్తమంగా రాణించాలని తెలియజేశారు. వనపర్తి జిల్లా విద్యారంగానికి నిలయమని కాబట్టి జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేసిన కలెక్టర్ అందరూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మిగతా2లో

## బోధనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలి**
**- గుంతపల్లి పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

సంగారెడ్డి, మార్చు 31( జనం సాక్షి ) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారికి చదువుపై దృష్టి మళ్లించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పేర్కొన్నారు. జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. మొదట ప్రాథమిక మిగతా3లో





## జంగరాయిలో ఎస్పీ పరామర్శ

**- 48గంటల్లో దోపిడీ కేసు చేదన**

**మెదక్ :** జిల్లాలోని జంగారాయి గ్రామంలో వృద్ధ దంపతులపై జరిగిన దోపిడీ ఘటనను పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బాధితులు సావిత్రి, అంజయ్యలను పరామర్శించి ధైర్యం చెప్పారు.కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబానికి మిగతా 6లో

## మాద్వర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం



మక్తల్, మార్చి 31 (జనంసాక్షి) మక్తల్ మండలంలోని మాధ్వర్ గ్రామంలో గ్రామాభివృద్ధికి దారితీసే కీలక కార్యక్రమం నేడు జరిగింది. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎన్నారై, ఈజీఎస్ నిధులతో మాధ్వర్ గ్రామం నుంచి శ్రీ గట్టు తిమ్మప్ప దేవస్థానం వరకు సుమారు ఒక కిలోమీటర్ మేర ఈ రహదారిని నిర్మిం చనున్నారు. గత ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలు దేవస్థానం వరకు సీసీ రోడ్డు ను నిర్మించాలని కోరగా, ఇచ్చిన హామీని నిల బెట్టుకుంటూ మంత్రి ఈ పనిని పూర్తి చేసి ప్రారంభించడం విశేషం. స్థానిక సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కొబ్బరికాయ కొట్టి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తన ప్రాధాన్యతగా భావిస్తున్నానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను మిగతా 6లో



# భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆదెల్లి రవీందర్

అమీన్పూర్, మార్చి 30 (జనం సాక్షి) :
భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బీరంగూడకు చెందిన ఆదెల్లి రవీందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మూడోసారి ఎన్నికైన ఆదెల్లి రవీందర్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదిత రులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం భాజపా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## రథోత్సవం .. రమణీయం



పాపన్నపేట, మార్చి 31 (జనంసాక్షి) : మండల కేంద్రం పాపన్నపేటలో శ్రీరామ నవమి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి వెంకటేశ్వర గుట్ట ప్రాంగణంలో రథోత్సవం రమణీయంగా సాగింది. రథాన్ని కొబ్బరి ఆకులతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, తదితరులు తగు ఏర్పాట్లు చేశారు.

## సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ

వెల్దండ మార్చి 31 (జనంసాక్షి): వెల్దండ మండల పరిధిలోని శంకర్ కొండ తండాలో సోమవారం సర్పంచ్ రవీందర్ నాయక్ గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. శంకర్ కొండ నుంచి సంద్రల గడ్డ తండా వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రారంభించామని తెలిపారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, త్రాగునీరు వంటి సదుపాయాలను కల్పి స్తామన్నారు. గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ మల్లేశ్వరి విజయ్ నాయక్, వార్డు సభ్యులు కళ్యాణ్ నాయక్, బుజ్జి, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మంజుల , రాములు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : తహశీల్దార్

కృష్ణ, మార్చి 31(జనం సాక్షి): చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కృష్ణ మండలం తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని కృష్ణ మండలం తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయలక్ష్మి, గిర్దావరి శరణ గౌడ్ తెలిపారు. హిందూపూర్ గ్రామంలో ఎస్సీ వాడలో సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు , ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



పోలీసు, రెవెన్యూ అధికారులు గిర్దావరి శరణ్ గౌడ్, చంద్రశేఖర్ పోలీసులు, ఎంపిడివో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి మహేష్ పంచాయతీ సర్పంచ్ అశ్విని మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమిటీ చైర్మన్ దొడ్డి కొమురయ్య వారసులకే చైర్మన్ ఇవ్వాలి

**- కురుమ సంఘం నేత, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాని బాబు**



చేర్యాల (జనంసాక్షి) మార్చి 31 : దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదా దొడ్డి కొమురయ్య వారసుడైన దొడ్డి చంద్రం కు మా త్రమే ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, కురుమ సంఘం నేత అందె నాని బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 28న 14 మందితో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ ప్రభుత్వం నియమించిందని అన్నారు. ఆ కమిటీలో అధికార పార్టీ నాయకులకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కి చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అనేకమంది కురుమలు ఉన్నారని వారిని కాదని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి దొడ్డి కొమురయ్య వారసుడైన చంద్రంతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కురుమలకు ఉత్సవ కమిటీలో చోటు కల్పించాలని కోరారు. ఈ సమా వేశంలో కురుమ సంఘం నాయకులు అందె బీరయ్య, భూమయ్య, అశోక్, కనకయ్య, శ్రీనివాస్, కరుణాకర్, యాదగిరి, బియ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల దశ నుంచే లక్ష్యం నిర్దేశించుకోవాలి

సూచించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు మంచి నడవడిక కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ అన్సీ శ్రీధర్ గౌడ్ చేతుల మీదుగా ముఖ్య అతిథులు మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి లను సన్మానించి వారికి మొమెంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాస్, డీఈవో అబ్దుల్ ఘని, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చేర్యాల మున్సిపల్ పాలకవర్గానికి ధన్యవాదాలు : జేఏసీ



చేర్యాల (జనంసాక్షి) మార్చి 31 : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు చేర్యాల మున్సిపల్ పాలకవర్గానికి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత 10 ఏళ్లుగా చేర్యాల ప్రాంత ప్రజలు జేఏసీగా ఏర్పడి వివిధ సందర్భాల్లో వివిధ రూపాల్లో అనేక ఉద్యమాలు నిర్వహిస్తూనే ఎప్పటికప్పుడు నాటి, నేటి ప్రభుత్వాలకు ఆకాంక్షను తెలియజేస్తున్న సందర్భంలో చేర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం రెవెన్యూ డివిజన్ యొక్క ఆవశ్యకత ఆకాంక్షను గుర్తించి ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు మున్సిపల్ పాలకవర్గానికి జేఏసీగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూళిమిట్ట మండలాల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గాలు మున్సిపల్ బాటలో నడిచి ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి ఆయా పార్టీల నాయకత్వానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, గౌండ్ల శ్రీనివాస్, శెట్టె కర్ణాకర్ ఉన్నారు.

# కన్నుల పండుగగా రథోత్సవం

బెజ్జంకి,మార్చి31,(జనం సాక్షి): మండల కేంద్రంలోని దాచారం గ్రామంలోని మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రథోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. మంగళవాయిద్యాల నడుమ అలంకరించిన రథంలో స్వామివారిని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భక్తులు జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి పరవశంలో మునిగిపోయారు. మహిళలు మంగళహారతులతో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైరా మనసా రాజేందర్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ రథోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తుందని,భక్తులు ఇలాగే పాల్గొని సంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు మరియు భక్తులు పాల్గొనీ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.



# బోధనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు.తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.




## మాసాయిపేటలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

వెల్దుర్తి మార్చ్ 31 జనం సాక్షి : మాసాయిపేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నాలుగోవ వార్షికోత్సవం మంగళ వారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముందుగా పుణ్యాహ వాచనము గణపతి హోమం రిత్విక హవనం, అఖండ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జమదగ్ని రేణుకా మాత కళ్యాణ ఘట్టాన్ని వేద పండితుల మధ్య మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఒడిబియ్యాన్ని, కానుకలను సమర్పించుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు గౌడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సర్పంలు శ్రీనివాస్ రెడ్డి నాగరాజు పొన్నం బిక్షపతి గౌడ్ గౌడ కులస్తులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

మునిపల్లి, మార్చి 31 (జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందని మునిపల్లి మాజీ జెడ్పీటిసి పైతర మీనాక్షి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ తెలిపారు. మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు అండగా నిలుస్తుందని అన్నారు. తాము పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవలో ముందుంటామని వారు తెలిపారు. వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శివ శంకర్, చిట్కుల వెంకటేశం, పరశురాం గౌడ్,,బాగన్న, బక్కన్న, శేఖర్, పెద్దలోడి రాజు, మల్లేశం సంగమేశ్వర్, ప్రేమానందం, కీర్తి ,మేతరి మానయ్య దత్తు ముదిరాజ్, బక్కన్న గోపులారం అంజన్న మధుకర్ బుచ్చన్న సుభాష్ పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ నేషనల్ ఛాంపియన్షిప్‌లో ఆకునూరు విద్యార్థి

చేర్యాల (జనంసాక్షి) మార్చి 31 :



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీ నగరంలో ఈనెల 30 నుంచి ఏప్రిల్ 3 వరకు జరిగే 54వ ఉమెన్స్ సీనియర్స్ హ్యాండ్ బాల్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఉమ్మడి" మెదక్ జిల్లా నుంచి చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన క్రీడాకారిణి మాద రజిత పాల్గొన్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ కార్యదర్శి మహమ్మద్ రఫత్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజిత పాఠశాల స్థాయి నుంచి అనేక రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటల్లో పాల్గొన్నదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి మాట్లాడుతూ.. తమ గ్రామం నుండి అనేకమంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదిగారని, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డ వారితోపాటు ప్రస్తుత ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ కడారి పల్లవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయోస్తావ శోభయాత్రకు భారీగా తరలి రావాలి

సంగారెడ్డి, మార్చు 31(జనం సాక్షి)



హనుమాన్ విజయోస్తావ శోభయాత్రకు భక్తులు భారీగా తరలి రావాలని శోభయాత్ర ప్రముఖ్ అదెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏప్రిల్ 2 న జరిగే హను మాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ 2 నా జరిగే శోభయాత్ర నిర్వాణ కోసం బీరంగూడ హను మాన్ మందిరంలో సమావేశం నిర్వహించారు. గత 19 సంవత్సరాలనుండి హనుమాన్ విజయోస్తావ శోభయాత్ర జరుగుతుందన్నారు. శోభయాత్ర సాయంత్రం 4 గంటల బీరంగూడ మార్కెట్ లో బహిరంగ సభ నిర్వహించిన అనంతరం మార్కెట్ నుండి శోభయాత్ర మొదలై బీరంగూడ తహసీల్దార్ కార్యాలయం నుండిరైస్ మిల్ మీదుగా వందన పూరి కాలనీ, బీరంగూడ గుట్ట కమాన్ తిరిగి భ్రమరాంబకు కాలనీ మీదుగా బీరంగూడ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, సంఘ ప్రముఖులు మనోజ్, బీజేపీ జిల్లా కన్సిల్ సభ్యులు ఆగారెడ్డి, బీరంగూడ కమిటీ ఉపాధ్యక్షులు నక్కల కిష్టయ్య ,ప్రధాన కార్యదర్శి వీరేశం, బీజేపీ నాయకులు రమేష్ ,శ్రవణ్ , ప్రవీణ్, సురేందర్, మహిళా మోర్చా నాయకులు తులసి, రమాదేవి, బంటు రమేష్ పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు దాతల విరాళాలు

వెల్దండ మార్చి 31 ( జనంసాక్షి ) :

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు తమ వంతుగా అదే గ్రామానికి చెందిన పకాడి జగదీశ్వర్(బొల్లంపల్లి రేషన్ డీలర్) రూ. 15 వేల రూపాయలు, వెల్దండ మండల మాదిగల ఐక్య వేదిక అధ్యక్షుడు దూళ్ళ సామెల్(గొల్లోనిపల్లి) రూ. 2 వేల రూపాయలు, మం డల మాదిగల ఐక్యవేదిక మాజీ ప్రధాన కార్యదర్శి తలారి జంగయ్య(తలారి జంగయ్య) రూ. 1016/ రూపాయలను మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు పకాడి. శశి కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పకాడి రామస్వామి, పడాల వెంకటేష్,పకాడి.అంజయ్య,పోలె అంజయ్య, పకాడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందించాలి

– డాక్టర్ వి. రామ్ రెడ్డి



జడ్చర్ల, మార్చి 31 (జనంసాక్షి): వైద్య రంగంలో మందుల లభ్యత అత్యంత కీలకమని, వ్యాధి నివారణలో ఔషధాల నాణ్యత ప్రధాన పాత్ర పోషిస్తుందని, లాభాపేక్ష కంటే సేవా దృక్పథంతో ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ వి. రామ్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి కిరణ్ మెడికల్ స్టోర్‌ను మంగళవారం డాక్టర్ వి. రామ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మందుల నాణ్యత కీలకమని, నమ్మకమైన సేవలతో నాణ్యమైన ఔషధాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహ కులకు సూచించారు. కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్, నాయకులు రవి గౌడ్, మమ్మద్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ రేణుక, లక్ష్మయ్య, హఫీజ్ రహమాన్, అజర్, మోయిన్ తదితరులు పాల్గొని యజమాని కిరణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాలలకు ఎంపికలు

నారాయణపేట మార్చి 31(జనం సాక్షి):నారాయణపేట జిల్లా కేంద్రంమినీ స్టేడియంలో మంగళవారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గల క్రీడా పాఠశాలలో 4వ తరగతి నందు ప్రవేశం కొరకై జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిం చారు.ఈ ఎంపికలకు నారా యణపేట జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించిన 74 మంది బాల బాలికలు పాల్గొన్నారు.ఈ జిల్లా స్థాయి లోఎంపిక అయిన బాల బాలికలకు ఏప్రిల్ 30, మే 1న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, హైదరాబాద్ నందు పంపబడునని డి వి ఎస్ ఓ వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డిలు,పి.ఇ.టీ లు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా కే.రతంగ్ పాండురెడ్డి

- ప్రత్యేక ఆహ్వానితులుగా కొండా శ్వేత




నారాయణపేట మార్చి 31(జనం సాక్షి):బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా సీనియర్ నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులుగా నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.కాగా పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

# సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి. ఎన్. సుమంత్‌కు అవార్డు



నాగర్ కర్నూల్, మార్చి 31 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి. ఎన్. సుమంత్ కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. మార్చి 29న జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నేషనల్ లైన్స్ క్లబ్ వారు ఈ ఉగాది పురస్కార అవార్డులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు రంగాలలో ప్రతిభావంతులై సామాజిక సేవ చేస్తున్న వారికి ఈ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులకు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి.ఎన్ సుమంత్ ఎంపికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా లో ప్రథమంగా ఫిజియోథెరపీని పరిచయం చేశారు. డాక్టర్ డీఎన్ సుమంత్, నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక కావటం లో సహకరించిన తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్, నేషనల్ లైన్స్ క్లబ్ వారికి డాక్టర్ సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్తికావస్తున్న కేఆర్ చెరువు విద్యుత్ సబ్ స్టేషన్ పనులు

మల్దకల్ మార్చి 31(జనంసాక్షి) జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో చేపడుతున్న 33 కెవి 11 విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తికావస్తున్నాయి. మండలంలోని ఇప్పటివరకు లో వోల్టేజ్ సమస్య లేకుండా ప్రభుత్వము సబ్ స్టేషన్లను మంజూరు చేయించి పనులను చేపడుతున్నారు. ఇప్పటికే మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ పనులుకుర్తి రావులచెరువు గ్రామంలోని శరీర వేగంగా జరుగుతుండగా ఉలిగేపల్లిగ్రామంలో జరుగుతున్న విద్యుత్తు సబ్ స్టేషన్ పనులు నత్త నడకగా కొనసాగుతున్నాయి. ఈనెలాఖరు లోగా ప్రారంభించడానికి అధికారులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పనులు చివరి దశలో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ సొంత గ్రామం కావడంతో పనులను తొందర తొందరగా చేపట్టి రైతులకు గ్రామస్తులకు అందుబాటులో తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారు.ఈ సబ్ స్టేషన్ నుండి శేషంపల్లి, కుర్తిరావులచెరువు గ్రామాలకు మాత్రమే విద్యుత్తు సరఫరా అవుతుందని అధికారులు అంటున్నారు.



# దళిత సర్పంచ్‌ను అవమానించిన వారిని అరెస్ట్ చేయాలి

- ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి డిమాండ్



నారాయణపేట మార్చి 31(జనం సాక్షి):నారాయణపేట జిల్లా మండలంలోని అమిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ ను సీతారాముల కళ్యాణం నుంచి బలవంతంగా లేపి అవమానించిన అగ్రకులానికి చెందిన మాజీ సర్పంచ్ స్వప్న,వెంకట్రామిరెడ్డి లను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షుడుడి దేవేంద్రప్ప, కార్యదర్శినర్సింహ,అంబేద్కర్ సంఘం సభ్యుడు టి.ఆశ ప్పడిమాండ్ చేశారు.

మంగళవారం సర్పంచ్ లక్ష్మీ నీ పరామర్శించిన అనంతరం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ఊరి కట్టు బాటు ప్రకారం ప్రతి సీతారాముల కళ్యాణం లో సర్పంచ్ పూజలో కూర్చోవాలని నిర్ణయాన్ని కాదని వెంకట్రా మిరెడ్డి దంపతులు పూజలో కూర్చున్న సర్పంచ్ లక్ష్మీ నీ అగ్రకుల అహంకారంతో బలవంతంగా లేపి పంపి అవమానించారని అన్నారు.

దాంతో సర్పంచ్ పోలీసు లకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు వాటిని అరెస్ట్ చేయక పోవడం విడ్డూరం అని అన్నారు.మరొకరికి అవ మానం జరగరాదంటి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తా మని హెచ్చరించారు.కాగా కుల మార్పిడిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు.ఈ తీర్పును ప్రభుత్వాలు వెంటనే అమలు చేసి మత మార్పిడులు అరికట్టాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఎస్.విజయ్ కుమార్,ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులులక్ష్మణ్, కనకయ్య,హన్మంతు, ఎం.కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం : ఎస్పీ వినీత్



నారాయణపేట మార్చి 31(జనం సాక్షి): నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఎచ్ సి గా విధులు నిర్వహిస్తున్న కే.బాలప్ప మంగళవారం పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యా లయంలో ఎస్పీ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందిం చిన బాలప్ప సేవలు అభినం దనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిర క్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపా రు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసం తోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకో వాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు.

పదవి విర మణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుం దని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు. బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖ లో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో పదోన్నతి పొంది, మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 సంవత్సరాల పాటు ప్రజ లకు సేవలందించి, దామ రగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణెమ్మ 4 గురు కూతుర్లు, ఒక కుమా రుడు ఉన్నారని తెలిపారు.

ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగ య్య, మహేష్, ఆర్ ఐ. విజయ్ భాస్కర్, ఎస్ఐలు రాజు, నరేష్,డి పి ఓ సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ పాల్గొన్నారు.

# రూ.2 లక్షలు రైతు రుణమాఫీ చెయ్యాలి : బికేఎస్



నారాయణపేట మార్చి 31(జనం సాక్షి): రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని భారతీ య కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది. మంగళ వారం ఆమే రకు నారాయణపేట తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జయకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి కే ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తా అని హామీ ఇచ్చి ఇంతవరకు చేయలేదని అన్నారు. ఆకారణంగా బ్యాంకులో రుణాలకు వడ్డీలు పెరిగిపోయి అప్పులు ఎక్కువ కావడం వల్ల రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పంటలు ఆరు గాలం పండించిన అడవి పందులు జింకలు, నెమలిల్లా కోతుల వల్ల పంటలు నాశ నం అవుతున్నయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి కే ఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా, నగర ఉపాధ్యక్షులు బాపనపల్లి రాము,తంగు విశ్వనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ , నారాయణపేట బైరం కొండ జిల్లాల పూర్ జాజపురం షేర్నపల్లి పేరపల్ల పగిడి మారి గడిముస్కపల్లి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం

- హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహా



జోగిపేట మార్చి 31 జనం సాక్షి

జోగిపేట జోగినాథుని జాతరలో భాగంగా మంగళవారంనాడు జోగినాధుని గుట్టపై శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో ఆడంబరంగా జరిగింది. వేలాది మంది భక్తులు హాజరుకాగా అందోలు శాసనసభ్యులురాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హాజరై కళ్యాణాన్ని తిలకిం చారు . వేద పండితుల మంత్రో చరణాలతో కళ్యాణం కన్నుల పండుగగా సాగింది, అనంతరం భక్తులు బారులు తీరి శివపార్వతులను దర్శించు కున్నారు. అనంతరం జోగిపేట వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి జోగిపేట కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచులు, భక్తులు ప్రజలు రథోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ శోభాయాత్రను విజయవంతం చేయండి

## భజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ పసుపుల భీమేష్



మక్తల్, మార్చి 31 (జనంసాక్షి) మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన జరిగే వీర హనుమాన్ విజయ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని బజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ పసుపుల భీమేష్ తెలిపారు.

ఈ సందర్భంగా వీర హనుమాన్ విజయ శోభాయాత్ర గోడ పత్రికను విడుదల చేశారు. శోభాయాత్ర మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తా ఉమామహేశ్వర ఆలయం నుండి ప్రారంభమవుతూ చత్రపతి నగర్, యాదవ నగర్, బ్రాహ్మణవాడ, వాకిటి వీధి, గాంధీ చౌక్, ఆజాద్ నగర్ మీదుగా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం కు చేరుకుంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు, అనధికారులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సంఘాల సభ్యులు, వివిధ భజన మండలీల సభ్యులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ గ్రామాన కూడ ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి వీర హనుమాన్ విజయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి జట్ల హనుమంతు, నారాయణపేట జిల్లా సహ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, సహ సంయోజక్ శివ, గోరక్ష ప్రముక్ అనిల్, మండల సంయోజక్ రామాంజనేయులు, నవీన్, పరశు రాం, బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

## - జిల్లా యస్పి. పరితోష్ పంకజ్



సంగారెడ్డి, మార్చు 31 (జనం సాక్షి) : శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు , సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# తహసిల్దార్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు



సదాశివాపేట, మార్చు 31 (జనం సాక్షి) : సదాశివపేట తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ను మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రావు పాటిల్, రవీందర్, శ్రీనివాస్, సలావొద్దీన్, మోహన్ గౌడ్, సర్పంచ్ లు, రైతు నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పరిరక్షణ చట్టం పట్ల హర్షం



నారాయణపేట మార్చి 31(జనం సాక్షి): న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావడం పట్ల నారాయణపేట సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక సి వి ఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతుఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాల్లో అమలవుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఒక మంచి సంకల్పంతో నిన్న ఆదివారం దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రివర్యులు ద్వారా అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.ఈ బిల్లును చట్టముగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈబిల్లు వలన కేవలం అడ్వకేట్ మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు రక్షణ ఆస్తుల పరిరక్షణ కూడా కల్పిస్తూ చట్టం రూపకల్పన చేయడం యావత్ తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్స్ ప్రయోజనం పొందినారన్నారు. ఈ చట్టాన్ని అమలు అమలు తీసుకురావాలని గతంలో రాష్ట్రంలోని న్యాయవాదులు ఎన్నో నిరసన చేపట్టిన ఉమ్మ డి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రు లు ఎంతో చొరవ చూపి చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. వారందరికీ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తరపున రాష్ట్రంలోని న్యాయవాదులు అందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీహరి దేవరకద్ర శాసనస భ్యులు జి మధుసూదన్ రెడ్డి నారాయణపేట శాసనస భ్యులు చిట్టెం పర్నికా రెడ్డికి, మహబూబ్నగర్ శాసనస భ్యులు శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ గౌడ్ అడ్వకేట్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి డి .శివ రాజ్ అడ్వకేట్, వైస్ ప్రెసిడెం ట్ మునావర్ అడ్వకేట్ , జాయింట్ సెక్రెటరీ దినేష్ వర్మ అడ్వకేట్, నారాయణ పేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రాజేష్ ఘాట్, నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో గ్రామపంచాయతీ వేలంపాటలు నిర్వహణ



## పార్కింగ్, అంగడి వేలాలకు మంచి స్పందన -- సోలాప్ కాంప్లెక్స్ టెండర్ వాయిదా

కొమురవెల్లి, మార్చ్ 31 (జనం సాక్షి) కొమురవెల్లి మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించిన వేలంపాటలు విజయ వంతంగా జరిగాయి. సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజ నేయులు అధ్యక్షతన, ఎంపీడీవో బి. లక్ష్మప్ప, ఎంపీఓ వి. శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి జి. రాజు, ఉప సర్పంచ్ పి. శ్రీనివాస్, వార్డు సభ్యుల సమక్షంలో జరిగిన వేలంలో వాహనాల పార్కింగ్ హక్కులను శివలింగు రమేష్ గౌడ్ రూ. 18.12000 పద్దెనిమిది లక్షల పన్నెండు వేల రూపా యలకు దక్కించుకున్నారు. అలాగే అంగడి (షాపుల) వేలాన్ని ఎక్కలదేవి అర్జున్ రూ. 97,000లకు పొందారు. సోలాప్ కాంప్లెక్స్ టెండర్‌కు సరైన టెండర్ రాకపో వడంతో దానిని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యా మందిర్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





వెల్దుర్తి మార్చ్ 31 జనం సాక్షి మండల కేంద్రమైన వెల్దుర్తిలోని భాష్య విద్యా మందిర్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వెల్దుర్తి లోని స్థానిక మార్కెట్ ప్రాంగణంలో వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనల ప్రేక్షకులను తల్లిదండ్రులను అలరించాయి. వివిధ అంశా లపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, ఆధ్యా త్మిక నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు అభినందించారు. భాష్యం విద్యా మందిర్ సమస్త డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల సర్వత ముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే వార్షికోత్స వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన వారిని ఘనంగా శాలువలతో సత్కరి ంచారు. మండలంలో ఎనలేని విధంగా భాష్యం విద్యా మందిర్ వార్షికోత్సవం నిర్వహించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం

## అమరచింత మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక




అమరచింత జనం సాక్షి మండల కేంద్రంలోని మంగళవారం నాడు వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్.అజయ్ ఆధ్వర్యంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్న ట్లు ఒక ప్రకటన లో ఆయన తెలిపారు. అధ్యక్షులు గా కె శంకర్.ఉపాధ్యక్షులు గా. డి. భగవంతు. శంకర్. ప్రధాన కార్యదర్శి గా. ఆర్. ఎన్. నాగరాజు. సహాయకార్యదర్సులు గా శ్రీను. రాంరెడ్డి. సభ్యులుగా.. పాపన్న చిట్టెమ్మ. కురుమన్న. ఆంజనేయులు. నరేందర్ మొత్తం 11గురు తో కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అజయ్ మాట్లాడుతు. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పెండింగ్ బకాయిలు విడుదల చేయాలనీ. పట్టణ ప్రాంతలల్లో కూడా ఉపాధి హామీని అమలుపరచాలని డీమాండ్ చేశారు. ఆసరా పెన్షన్ లను రెట్టింపు చేస్తామన్నాహామీ లను అమలు చేయాలనీ కోరారు. ఉపాధి లో కొలతల పద్దతి రద్దు చేసి రోజు కూలి 600 ఏడాదికి 200రోజుల పనిదినాలు కల్పించాలని డీమాండ్ చేశారు. ఉపాధి లో రోజు రెండు పూటలా ఫోటో కాప్చర్ విధానం ను రద్దు చేయాలనీ. ప్రతి కూలిని ఫోటో అప్లోడ్ చేసే సందర్భంగా సర్వర్ సమస్యలు వస్తున్నాయని దింతో కూలీలా కు ఆఫ్ లైన్ లో అటెండెన్స్‌కు అవకాశం కల్పించాలని కోరారు.



## తెలంగాణ మోడల్ స్కూల్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం

బెజ్జంకి,మార్చి31 (జనం సాక్షి):
మండల కేంద్రంలోని ఎల్లంపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో డా.కొండ్ల విద్యా ప్రకాశ్–స్వేత (బెజ్జంకి ఎక్స్ ఎంపిటిసి కొండ్ల వెంకటేశం కుమారుడు) సౌజన్యంతో కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టీచర్లు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధంగా సీపీఆర్ ఎలా చేయాలో డా.కొండ్ల విద్యా ప్రకాశ్ ప్రత్యక్షంగా వివరించి,ప్రాక్టికల్‌గా చూపించి అందరికీ సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవసరమైన సూచనలు, సలహాలను కూడా సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సంగీత,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసులాబాద్‌లో శ్రమదానం

**- 3వ వార్డులో శుభ్రత పనులు - ప్రజల భాగస్వామ్యం అభినందనీయం**

కొమురవెల్లి( జనం సాక్షి) మార్చ్ 31 మండలంలోని రాసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్, పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం 3వ వార్డులో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది, బౌద్ధార్ గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని శుభ్రత పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## వెల్దుర్తిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఆదర్శ్



వెల్దుర్తి మార్చి 31 జనం సాక్షి : వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రత్యేక వైద్య బృందం గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శిరీష సుచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టరు శిరీష సౌజన్య కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## పారాక్వాట్ నిషేధం హర్షణీయం : డా. రఘు సుప్రీత్ రెడ్డి

మహబూబ్‌నగర్,అర్బన్ మార్చి 31: (జనం సాక్షి)పారాక్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారక మందును నిషేధిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మహబూబ్‌నగర్ యంఐసియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రఘు సుప్రీత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాణాలను బలి తీసుకుంటున్న ఈ విషపదార్థంపై నిషేధం విధించడం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఒక గొప్ప ముందడుగు అని ఆయన కొనియాడారు.

ప్రాణాంతకమైన 'పారాక్వాట్': ఈ సందర్భంగా డాక్టర్ రఘు సుప్రీత్ రెడ్డి మాట్లాడుతూ, పారాక్వాట్ శరీరంలోకి వెళ్తే దానికి ఎలాంటి ప్రతివిషం లేదని స్పష్టం చేశారు. గత కొన్ని ఏళ్లుగా ఎంతో మంది యువకులు ఈ విషం ప్రభావంతో మరణించడం చూసి చలించిపోయానని, అందుకే దీనిపై విస్తృత అవగాహన కల్పించే ప్రయత్నం చేశానని ఆయన పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు**

ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో పారాక్వాట్‌ను రెండు నెలల పాటు నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, ఈ అంశంపై అసెంబ్లీలో మరియు ప్రభుత్వం వద్ద గట్టిగా గళం వినిపించి మద్దతుగా నిలిచిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**నిషేధాన్ని పొడిగించాలి:**



ప్రస్తుతానికి రెండు నెలల నిషేధం విధించినప్పటికీ, భవిష్యత్తులో ఈ విషం వల్ల మరిన్ని ప్రాణాలు పోకుండా ఉండాలంటే ఈ నిషేధాన్ని శాశ్వతంగా పొడిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇటువంటి ప్రజాహిత నిర్ణయాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఆశిస్తున్నట్లు డాక్టర్ రఘు సుప్రీత్ రెడ్డి పేర్కొన్నారు.

## జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

చేస్తే బాగుంటుందని మరి కొందరు సభ్యులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు, ప్రభుత్వ అనుమతులతో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం అని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి తర్వాత జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జాతరను కూడా అట్టహాసంగా నిర్వహిస్తామని, అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు ప్రభుత్వ పరంగా ఏదైనా ఆర్థిక సహాయం అందించాలని అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ పరంగా అంబేద్కర్ జాతర కు ఎలాంటి నిధుల ప్రొవిజన్ లేదని, జయంతిని మాత్రమే ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతూ వస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, కౌన్సిలర్ మహేష్, జయశ్రీ, దళిత సంఘాల సభ్యులు శరణప్ప, ఈశ్వరమ్మ, మహా దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగరాయిలో ఎస్పీ పరామర్శ



న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.కేసు ఛేదనలో పోలీసుల పనితీరును గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ ఎస్పీని శాలువాతో సన్మానించారు. గ్రామ ప్రజల సహకారంతోనే నిందితుడిని త్వరగా పట్టుకోవడం సాధ్యమైందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లూస్ అందించిన గ్రామస్థులను కూడా సన్మానించారు.

ప్రజలు––పోలీసుల సమన్వయంతో నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్పీ అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచిస్తూ, అనుమానితులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐ నారాయణ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాద్వార్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాధ్వర్ గ్రామ అభివృద్ధికి మంత్రి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ప్రశంసనీయమని, భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు, చంద్రకాంత్ గౌడ్, గాయత్రి అనిల్ సంతోష్ రెడ్డి, రాజేశ్వరరావు, డాక్టర్ ఆశప్ప, రామకృష్ణ (ఆర్.ఎం.పి), బొంబాయి శంకరప్ప, సక్రమొల్ల నరసింహులు, వడ్ల సత్యప్ప, వెంకటేష్ గౌడ్, ప్యట సౌరప్ప, వార్డ్ మెంబర్ బాట నరసింహులు తదితరులు. గ్రామ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రికి అభినందనలు తెలియజేశారు.



## చదువుతోపాటు విలువలు నేర్పించాలి

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి బ్యూరో మార్చ్ 31 జనంసాక్షి విద్యాపర్తిగా పేరొంది దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం శుభసూచకమని,విద్యార్థులకు విలువలతో కూడిన చదువు, సంస్కారం, తల్లిదండ్రులపై భక్తిశ్రద్ధలు ఉండేలా విద్యా బోధన చేయాలని దాంతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను రాణించేలా ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన "బచ్ పన్" పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత ప్రాంతం మీద ఉన్న అభిమానంతో ఎంతో కొంత సేవ చేసుకోవాలన్న దృక్పథంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన మీ రాసీపల్లి శ్రీనివాసులు గారికి, ఆయన కుమారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపడుతుందని అన్నారు.ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక నూతన చట్టం తీసుకువచ్చారని, తల్లిదండ్రులను సరిగా చూసుకోలేని వ్యక్తుల జీతాల నుంచి 10 నుంచి 15 వేల రూపాయలను అందజేసే విధంగా చట్టం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పలువురు నిరుద్యోగులకు అందుకు సంబంధించిన బుక్ మెటీరియల్ ను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ గారు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్. క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

- ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



మక్తల్, మార్చి 31 (జనంసాక్షి) కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 28వ సంవత్సర వార్షిక మజ్జిగ అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పాడి పశు సంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మంగళవారం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత మజ్జిగ, అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 27 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. బీదవారి పెళ్లిళ్లకు, పుస్తెలు, మెట్టలు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నామని కొత్త సూర్యనారాయణ గుప్తా తెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, బి.చంద్రకాంత్ గౌడ్, బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, గణేష్, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, దేవరింటి నరసింహారెడ్డి, గోలపల్లి నారాయణ, చిన్న హనుమంతు, బి. నర్సింలు, అన్వర్, మనన్, కావలి ఆంజనేయులు, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, పి.రంజిత్ రెడ్డి ,శు భోదయ రాములు, మందుల నరేందర్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్ధన్, చందాపూర్ రాములు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా పట్లోల విజయ్ మోహన్ రెడ్డి నియామకం



మొగుడంపల్లి,మార్చ్ 31 (జనంసాక్షి ):భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన పట్లోల విజయ్ మోహన్ రెడ్డి కు శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా పేరున్న ఆయనకు ఈ పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ నియామకం వల్ల పార్టీకి మరింత ఉత్సాహం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విజయ్ మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## చిత్రియాల్ ఇసుక .. హక్కు సెకయ్యకు

పాపన్నపేట, మార్చి 31 (జనంసాక్షి) : మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన ఇసుకకు మంగళవారం వేలం నిర్వహించారు. సుమారు 55 ట్రిప్పులు,165 క్యూబిక్ మీటర్లు వేల నిర్వహించగా రూ. 570 లకు క్యూబిక్ మీటరుకి అత్యధిక వేలం పాట పాడి గ్రామానికి చెందిన సెకయ్య హక్కు పొంది నట్లు తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. రెవెన్యూ ఆర్ఐ సత్తు స్వామి,త ̛దితరులు ఉన్నారు.



## మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షురాలుగా పుష్పలత



కొల్చారం, మార్చి 31, (జనం సాక్షి): తెలంగాణ గౌడ సంఘం మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన పాల్వంచ పుష్పలతను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పల్లె రామచంద్ర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని బలపరచాలని సూచించారు. గౌడ సంఘం ఆశయాలు, లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తానని పాల్వంచ పుష్పలత తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొవ్వూరి సంగమేశ్వర్



సదాశివపేట మార్చి 31(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నియమించారు. కొవ్వూరు సంగమే శ్వర్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి అవకాశం రావడం తాను అదృష్టంగా భావిస్తు న్నానన్నారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర బిజెపి పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో పాటు పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఒలంపియడ్ పరీక్షలో మక్తల్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

- అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, మార్చి 31 (జనంసాక్షి) : మక్తల్ శ్రీ చైతన్య పాఠశాల నుంచి ఐఎన్ టి ఎస్ ఓ ఒలంపియడ్ పరీక్షలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తెలియజేయడానికి ఎంతో గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి విద్యార్థులను ఎంతో అభినందించి వారు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మక్తల్ కి వారి తల్లితండ్రులకు వారి పాఠశాల కి ఎంతో పేరు తేవాలని అభినందించారు. ఏజియం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విజయాలు ఒక్క శ్రీ చైతన్య కి సాధ్యమని ఇటువంటి ఫలితాలని అందించి తల్లితండ్రుల కలల ను సాధ్యచేస్తుంది అని తెలిజేస్తూ విద్యారులను, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ను ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ శాఖ ప్రిన్సిపల్ రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘు బాబు, పాఠశాల డీన్ రఘు, ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగారంలో పౌరహక్కుల దినోత్సవం



చిలప్ చేడ్,జనంసాక్షి :- ప్రతి పౌరుడు హక్కుల సాధన కోసం పాటు పడాలని చిలప్ చేడ్ మండల ఎస్ఐ నర్సింలు,ఆర్ఐ సునీల్ అన్నారు.మండలంలోని గంగారం గ్రామంలో మండల అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ నర్సింలు మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇక కొన్ని ప్రాంతాలలో కుల వివక్ష కొనసాగుతుందని,దానిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అదేవిదంగా హక్కుల సాధన దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీల్ చౌహాన్,సర్పంచ్ సుదీర్ రెడ్డి, కార్యదర్శి అశోక్,రెవెన్యూ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ జిల్లా, మండల అధ్యక్షులకు సన్మానం

సదాశివపేట మార్చి 31(జనం సాక్షి)
సదాశివపేట మండలం బొబ్బిలి గ్రామ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో మంగళవారం వీరశైవ లింగాయ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, గౌరవ అధ్యక్షుడు ఏదుల సంగమేశ్వర్, వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల నాగేశ్వర్ పాటిల్, కోశాధికారి ఏదుల కిరణ్ కుమార్ లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ సమాజం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు పాల్గొన్నారు.






## కల్వకుర్తిలో ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన కౌన్సిలర్ చిత్తారి ఎల్లమ్మ

కల్వకుర్తిరూరల్,మార్చి 31,(జనంసాక్షి):-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ చిత్తారిఎల్లమ్మ శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. తొమ్మిదవ వార్డులోని పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభం




మల్దకల్ మార్చి 31 (జనంసాక్షి) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యాలయాలకు వచ్చేప్రజల కోసం వేసవికాలంలో దాహార్తి తీర్చడానికి అధికారులు ప్రతి కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రేణుక,తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కల్వకుర్తిరూరల్,మార్చ్ 31,(జనంసాక్షి):
కల్వకుర్తి పురపాలక సంఘం కల్వకుర్తి లో 2026-27 గాను తొలిబడ్జెట్ సమావేశంచైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్ పర్సన్ శానవాజ్ ఖాన్, కమిషనర్ మహమ్మద్ షేక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. 2026- 2027 సంవత్సరానికి సంబంధించిన అంచనాఆదాయం సుమారు 51.50 కోట్లతో,2026-27 బడ్జెట్ వ్యయంసుమారు 51.38 కోట్లతో, 2026.27 బడ్జెట్ మిగులు సుమారు 0.12 కోట్ల తో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులు,రాబోయే ఏడాది లో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఏఎన్ఎం నిరంజనమ్మకు ఘన సన్మానం



తెలకపల్లి, మార్చి31, (జనం సాక్షి):
రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన గౌరెడ్డిపల్లి మహిళా ఆలేరు ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న నిరంజనమ్మను మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామ పెద్దలు, యువకులు మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈసదర్భంగా పలువురు మాట్లాడుతూ తమ గ్రామ మహిళ రాష్ట్ర స్థాయి లో రాణించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. వయస్సును లెక్క చేయకుండా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి గౌరెడ్డిపల్లి గ్రామానికి గౌరవ తెచ్చిందని అన్నారు ఇలాంటి మరెన్నో పోటీల లో పాల్గొని ప్రతిభ కనబర్చాలని ఎల్లవేల తమ సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ లు అచ్యుతారెడ్డి.సుకుమార్ రెడ్డి మాజీ ఎంపిటిసి రామకృష్ణ. వార్డుసభ్యులు కృష్ణయ్య.నరేందర్ రెడ్డి. వనజ.స్వప్న.ఏడబ్ల్యూటి సి జ్యోతి .మాజీవార్డుసభ్యులు కర్ణాకర్.శశికుమార్ రెడ్డి.శేఖర్ మల్లేష్.ఈశ్వర్ .సిపిఐ రైతుసంఘం జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ .బిఆర్ఎస్ నాయకులు పర్వతాలు.రాజేందర్ రెడ్డి. రామకృష్ణ .గ్రామ యువకులు భరణి సాగర్.రాముడు.అంజి.శివ.రామకృష్ణ.శ్రీను.రాజ మల్లేష్.తిరుపతయ్య.లక్ష్మయ్య.ఖాజ వి నరేందర్ రెడ్డి. వెంకటేష్. భీమయ్య. బుచ్చిరెడ్డి.నారాయణ. స్వామి.ఆర్ పర్వతాలు.గ్రామ పంచాయతీ కార్మికులు బాలస్వామి.రామస్వామి.తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కొమ్ముల కృష్ణయ్య వ్యవహరించారు.

# వనపర్తిని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి




### మున్సిపల్ సిబ్బంది పద్ధతులు మార్చుకొని నిబద్ధతతో పని చేయాలి

### స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 31 జనంసాక్షి
వనపర్తి పురపాలికలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి 55.31 కోట్ల సవరించిన వార్షిక అంచనా బడ్జెట్‌ను ఆమోదించిన వనపర్తి మున్సి పల్ కౌన్సిల్, 2026-27 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పురపాలికలో 55.31 కోట్ల ఆదాయం, సమకూరనున్నట్లు సవరించిన అంచనా బడ్జెట్‌ను వనపర్తి పురపాలిక కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఇందులో మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు ఉన్నాయి.మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2025-26 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభముందు ఉంచారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026-27 కు 55.31 కోట్లు గా అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్ గా కేటాయిం చినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో 36.46 కోట్ల రూపాయలు ఆదాయంగా సమకూ ర్చుకోగా అందులో నుంచి 28.03 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8.43 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలెన్స్ గా చూపించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలి పించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సి పల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ లోగా మున్సిపల్ ఇంజనీ రింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు. అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధి దీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి, ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్తితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తు న్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్తితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది తమ పనితీరును మార్చుకో వాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలి లేని పక్షంలో సెలవు పై వెళ్ళిపో వాలని హెచ్చరించారు. రోడ్డు పైన చిరు వ్యాపారం చేసుకునే వారిని నచ్చచెప్పి సమీకృత మార్కెట్‌కు పంపించాలని, ఇంతముందు ఉన్న దుకాణాల రేటును గణనీయంగా తగ్గించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుం టామని తెలి యజేశారు. నిధులు సమకూర్చుకు ంటేనే అబి. వృద్ధి సాధించవచ్చని సూచించారు. పురపాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నిధులు సమకూర్చుకుంటే కేంద్ర నిధులు రావడం కష్టమని తెలిపారు. వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుని విమర్శించే స్థాయి లేదు



## ఐదు మున్సిపాలిటీలో ఓటమి పాలైన

## సిగ్గు రాలేదా..

## పదవులు, టిక్కెట్లు అమ్ముకునే నీచ చరిత్ర నీది..

## జిల్లా మంత్రి ఒత్తిడితోనే మా మీద అక్రమ మైనింగ్ కేసు..

## కాటా ఆరోపించిన భూముల కబ్జా వట్టి మాటలే..

## ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే..

## అనవసర ఆరోపణలు చేస్తే గుణపాఠం చెప్తాం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు. మార్చి 31 (జనంసాక్షి) తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు పై, మూడు సార్లు ప్రజల మద్దతు తో గెలిచిన నా మీద మాట్లాడే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్ కు లేదని ఇప్పటికైనా బట్టేబాజ్ మాటలు బంద్ చేసి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.

పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పైన తన పైన వ్యక్తిగతంగ చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పటాన్చెరు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చిత్తుగా ఓడిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావు పై..మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నాపై ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించి..ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పిన కాటా తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలకు బీ ఫామ్ లు అమ్ముకోవడం,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి గ్రామానికి, మండలానికి, మున్సిపాలిటీలకు, డివిజన్లకు ఏజెంట్లను పెట్టుకొని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడడం నిజం కదా అని ప్రశ్నించారు.

పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 40 లక్షలకు అమ్ముకున్నా విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు.

జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా కూతురు పెళ్లికి బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు . జిల్లా మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకొని తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు.

**కోర్ట్ ఆదేశించిన రీ సర్వే చేయట్లేదు..**

2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని లక్డారంలో సర్వేనెంబర్ 738 లో 15 ఎకరాల భూమిని క్రషర్ కోసం కేటాయించారన్నారు. అప్పటికే ఆ భూముల్లో ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ ఆ భూముల్లో జాతీయ రహదారికి సంబంధించి కంకరణ మైనింగ్ నిర్వహించారని అదే స్థలాన్ని తమ సంతోష్ శాండ్ కంపెనీకి మైనింగ్ కి కేటాయించగా మేము అక్కడ క్రషర్ వ్యాపారం నిర్వహించామన్నారు.

అయితే అప్పటికే ప్రోగ్రెస్ కంపెనీ మైనింగ్ నిర్వహించిన వాటా తేల్చకుండానే తమ పై మంత్రి దామోదర కక్ష కట్టి రాత్రికి రాత్రే 11 తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 38 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని ఆరోపిస్తూ పదిరెట్లు పెనాల్టీ వేసి 380 కోట్ల రాయల్టీ చెల్లించాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. అయితే చివరకు 58 కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీ సర్వే నిర్వహించి ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ కంపెనీ చేసిన మైనింగ్ లెక్క తేల్చాలని కోర్టు ఆదేశించిన అధికారుల పై ఒత్తిడి తెచ్చి సర్వే నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

**భూకబ్జా ఆరోపణలు వట్టివే..**

పోచారం సర్వేనెంబర్ 62లో తమ కుటుంబ సభ్యులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిని కబ్జా చేసి విక్రయించారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 1974 లో స్వాతంత్ర సమరయోధుల కోటా కింద సర్వే నంబర్ 62 లో వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఆ తర్వాత 1997 లో ఆ భూమిని ప్రేమ్ లాల్ అనే వ్యక్తికి అమ్మగా ఆ తర్వాత ఆ భూములను మరికొందరు కొని ప్లాట్లు చేసి ఇండ్లు నిర్మించి విక్రయించారని తెలిపారు. ఈ విషయంలో కాట నిజ నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. పార్టీలోని ఆనంద్ నగర్ లేఔట్ లో ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూముల్లో తమ ప్రమేయం లేకున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

అన్నారంలో 117 మంది రైతుల దగ్గర నుంచి 12 లక్షల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలను ఖండించారు. ఆ భూములు 81 మందికి సర్టిఫికెట్లు అందించామన్నారు. 2001 నుంచి రాజకీయాల్లో ఉన్న తాను తన సొంత భూములను నమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ఒక గజం స్థలం నేను కబ్జా చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు. సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్ మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబ సభ్యులకు న్యాయం చేయని నువ్వు పటాన్ చెరు ప్రజలకు ఏం ఒరగబెడుతావని ప్రశ్నించారు. అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకొని ప్రభుత్వం దగ్గర నిధులు తెచ్చి పటాన్ చెరు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు.




# గ్రామపంచాయతీ ఆదాయానికి గండి

మల్దకల్ మార్చి31 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ ప్రతి సంవత్సరం మార్చి నెలాఖరులోగా వేలం పాటలు నిర్వహించాల్సి ఉంది.కానీ గ్రామపంచాయతీ అధికారులు వేలంపాటలను రెండుసార్లు నిర్వహించగా రెండుసార్లు వాయిదా పడాయి.గ్రామపంచాయతీకి ఆదాయం రాకుండగా గుత్తేదారులు కుమ్మక్కై ఐదుమంది గుత్తేదారులు వేలంపాటలో పాల్గొనగా ఐదు మంది కూడా రింగు ఏర్పడి వేలం పాటను తక్కువ ధరకు ఇస్తే పాడుతామని గుత్తేదారులు అనడంతో అధికారులు వేలంపాటను మరోసారి పై అధికారులుదృష్టికి తీసుకెళ్లారు.గత సంవత్సరం 4 లక్షల 13 వేలు వేలంపాటను దక్కించుకున్నారు.కానీ ఈసారి అధికారులు 3లక్షల77 వేలు కంటే 500 రూపాయలు ఎక్కువ పాడిన వారికి ఇవ్వాలని నిర్ణయించారు.గుత్తేదారులు మాత్రం 2 లక్షల రూపాయలకు ఇస్తే తీసుకుంటామని గుత్తేదారులు అంటున్నారు.వారి కట్టిన డిడిలను వాపస్ తీసుకుని వెళ్లారని అధికారులు తెలిపారు.గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి మాబి అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.గుత్తేదారులు మాకు గిట్టుబాటు కావడంలేదని,గతంలో లారీలు ఆటోలు చార్జీలు వసూలు చేయగా ఈసారి మాత్రం వసూలు చేయవద్దని అనడంతో వారు తక్కువ ధరకే ఇవ్వాలని గుత్తేదారులు పట్టుపట్టారు.ప్రతి సంవత్సరము గ్రామపంచాయతీ ఆదాయాన్నిగండి పడుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ముగిసిన యన్ యస్ యస్ వేసవి ప్రత్యేక శిబిరం



నారాయణపేట మార్చి31 (జనం సాక్షి): నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో మంగళవారం చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత అధ్వర్యంలో నిర్వహించిన యూనిట్ 3 యన్ యస్ యస్ వేసవి ప్రత్యేక శిబిరం ముగిసింది. చివరిరోజు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి హజరై మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, హరితహారం, అక్షరాస్యత పై సర్వే, శ్రమదానం, మరుగుదొడ్ల పై ప్రజలకు అవగాహన కల్పించినందుకు, వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ఉత్సాహంగా చేపట్టినందుకు వాలంటీర్లులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. మా దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే గ్రామంలో అసౌకర్యాలు, ఇబ్బందులు కలిగితే మన్నించాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జీపిఓ విజయకుమార్, హెచ్ఎం జయప్రకాష్ ను వాలంటీర్లు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి సంగీత, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, సాత్వీక, వాలంటీర్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ

వెల్దండ మార్చి 31 ( జనంసాక్షి ): వెల్దండ మండల పరిధిలోని శంకర్ కొండ తండాలో సోమవారం సర్పంచ్ రవీందర్ నాయక్ గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. శంకర్ కొండ నుంచి సంద్రల గడ్డ తండా వరకు సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రారంభించామని తెలిపారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగునీరు వంటి సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ మల్లేశ్వరి విజయ్ నాయక్, వార్డు సభ్యులు కళ్యాణ్ నాయక్, బుజ్జి, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మంజుల , రాములు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

మెదక్, మార్చి 31 (జనం సాక్షి): ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో చేసిన సేవలే తమకు గుర్తింపునిస్తాయని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఉద్ఘటించారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో పశుసంవర్ధక శాఖలో విలేజ్ లైవ్ స్టాక్ ఆఫీసర్గా 29 సంవత్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావిస్తున్న కోటాల హరి శంకర్ అభినందన సభ కార్యక్రమంలో మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగులు నోరులేని మూగజీవాల సంరక్షణ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామంలోని రైతుల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు అనంతరం జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి హరిశంకర్ దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు యండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి శివాజీ, వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బిస గోపాల్, లింగమూర్తి, టీఎన్జీవో ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, వెటర్నరీ డాక్టర్లు రేఖ, కావ్య, సుదర్శన్, చెన్నయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా అదనపు ఎస్పీకి ఎస్పీగా ప్రమోషన్

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 31 (జనం సాక్షి): మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ కి ఎస్పీగా ప్రమోషన్ లభించింది. ప్రమోషన్ పొందిన ఆయనను సీఐడికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మహేందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు

**- ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

మెదక్, మార్చి 31 (జనం సాక్షి): హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లాలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.



జిల్లాలోని హనుమాన్ దేవాలయాలు, ఊరేగింపు మార్గాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.
వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
తప్పుడు ప్రచారాలు, ఇతరులను కించపరిచే ప్రవర్తన, అనవసర గొడవలకు పాల్పడితే సంబంధితులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలని, అసత్య సమాచారాన్ని వ్యాప్తి చేయరాదన్నారు. జిల్లా ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ కోరారు.

## సరఫరాకు అంతరాయం కలగకుండా మరమ్మతులు

నేడు మామిడిగి, మెటల్ కుంట విద్యుత్ ఉప కేంద్రాల్లో సరఫరా నిలిపివేత
జహీరాబాద్ రూరల్ డివిజన్ విద్యుత్ అధికారి శ్రీనివాస్



న్యాల్ కల్, మార్చ్ 31, (జనం సాక్షి) : అకాల వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు మెరుపులు, వడగండ్లతో కురుస్తున్న అకాల వర్షంతో తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా మరమ్మతులు చేపట్టనున్నట్లు, ఈ మేరకు న్యాల్ కల్ మండలంలోని మామిడిగి, మెటల్ కుంట విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు జహీరాబాద్ రూరల్ విద్యుత్ అధికారి శ్రీనివాస్, మండల విద్యుత్ అధికారి బాలకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మెటల్ కుంట ఉప కేంద్రాల పరిధిలోని బసంతపూర్, కల్బేమల్, రాజోల, మెటల్ కుంట. మామిడిగి ఉప కేంద్రం పరిధిలోని మామిడిగి, గణేష్ పూర్, హుస్సెళ్ళి, తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక వేలంపాట..

**- 80,500 రూపాయలకు దక్కించుకున్న గుర్రాల సుధాకర్ - అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, జెసిబి సీజ్..**

నార్సింగి, మార్చ్ 31 జనం సాక్షి
మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఇసుక బహిరంగ వేలంపాటను తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంపాటలో 8 మంది పాల్గొన్నారు, మొత్తం 25 ట్రిప్పుల ట్రాక్టర్ ఇసుకకు జరిగిన వేలం పాటలో చివరికి గుర్రాల సుధాకర్ రూ. 80,500 కు దక్కించుకున్నారు. నార్సింగి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గుండు చెరువు వాగు నుండి తీసిన ఇసుకను బాబు మేస్త్రి అనే వ్యక్తి స్థలంలో కుప్పలుగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో మార్చి 30న ఉదయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకుని పంచుల సమక్షంలో ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇసుక కుప్పలకు సున్నంతో మార్కింగ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను మంగళవారం వేలం వేస్తామని తహసీల్దార్ ప్రకటించారు. అయితే, మార్చి 31 అర్ధరాత్రి సమయంలో శాలిపేట కు చెందిన బుస్స రాజు అనే వ్యక్తి సీజ్ చేసిన ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తస్కరించినట్లు సమాచారం అందింది. దీంతో వెంటనే స్థానిక ఎస్ఐ బీమరి సృజన పోలీసు సిబ్బంది, అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించగా దాదాపు 10 ట్రాక్టర్ల మేర ఇసుకను తస్కరించినట్లు గుర్తించి, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక జే.సీ.బీ, మూడు ట్రాక్టర్లు ట్రాలీలతో సహా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను నార్సింగి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణానికి తరలించారు. జీపీఓ



మాసుల నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన, తహసీల్దార్ గ్రేస్ బాయి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు. అనంతరం తహసీల్దార్ గ్రేసీబాయి మాట్లాడుతూ వేలంపాటలో ఇసుకను కొనుగోలు చేసిన వ్యక్తి ఇసుకను తరలించే సమయంలో ట్రాక్టర్ నంబర్ను తప్పనిసరిగా నమోదు చేసుకొని తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఉదయం నుండి సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే ఇసుకను తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చౌటకూర్ మార్చి, 31( జనం సాక్షి): గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి 10 గంటల సమయంలో పిఆర్ గార్డెన్ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కోర్పోల్ గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ (25) గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. ఉదయ్ కిరణ్ కూలి పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు.కూలి పని నిమిత్తం మా గ్రామానికి చెందిన బోయిని విష్ణుకు సంబంధించిన ద్విచక్ర వాహనం-టీఎస్29బీబీ4197 నెంబర్ గల మోటార్ సైకిల్ తీసుకుని పనిమీద వెళ్లాడు.అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో మా గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బేగరి మాణిక్యం మీ కుమారుడు ఉదయ్కిరణ్ పి పి ఆర్ గార్డెన్ సమీపంలోని కాలువలో రోడ్డు పక్కన తలకు తీవ్ర గాయమై పడి ఉన్నాడని తండ్రి నాగయ్య కు సమాచారం తెలిపాడు. దీంతో మేము అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ వాళ్ళు మేము వెళ్లి పరీక్షించగా మా కుమారుడు అప్పటికే మృతి చెందాడని 108 సిబ్బంది తెలిపారు. అయితే మా కుమారుడు ఉదయ్ కిరణ్ పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో ఏదో గుర్తు తెలియని వాహనం



ఢీ కొట్టి మృతి చెందాడని అనుమానం ఉన్నది, కాబట్టి దీనిపై పూర్తి వివరాలు సేకరించి చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని మృతుడి తండ్రి నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై విశ్వజన్ విలేకరులతో తెలిపారు.

## నిమ్జ్ హద్దురాళ్లను తొలగించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

న్యాల్ కల్, మార్చ్ 31, (జనం సాక్షి) :
కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వుల మేరకు స్థానిక నిమ్జ్ , రెవెన్యూ అధికారులు జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్ ) స్థలంలో ఏర్పాటు చేసిన హద్దురాళ్ళను తొలగించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి నట్లు హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపారు. స్థానిక తహసిల్దార్ ప్రభువులు ఆదేశం మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జాతీయ



పెట్టుబడులు ఉత్పాదక మండలి ప్రాజెక్టులో మంగళవారం ఉదయం స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సిబ్బంది కలిసి మండలంలోని రుక్మాపూర్, ముంగి తండాలోని సర్వే నెంబర్ 48/2, 48/12, 49, 148లో ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించడానికి గుర్తించి తాసిల్దార్ కు వివరించారు. తహసిల్దార్, ఎస్సై, రెవెన్యూ సిబ్బంది విచారణ చేపట్టగా.. అందుకు బాధ్యులైన చోహన్ శంకర్, రాజు, పుట్లిక్, బొజ్జ నాయక్, శ్రీకాంత్ లపై కేసు నమోదు చేశారు. మార్చ్ 2న కలెక్టర్ ప్రావీణ్య జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, విశాలాక్షి, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఆర్డీఓ, తదితరులతో సమావేశం పై ఈ పాటికే నిమ్జ్ పరిధిలో ఉన్న భూములను సర్వే చేపట్టి హద్దురాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశం మేరకు సర్వే చేపట్టి హద్దురాళ్లను ఏర్పాటు చేస్తుండగా ఈ ఐదుగురు వ్యక్తులు న్యూసెన్స్ చేయడంతో తహసిల్దార్ ఎన్ఐకి ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ ప్రభులు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి

**ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు**

**చేగుంటలో “ఎరైవ్ అలైవ్” కార్యక్రమం -- ఉచిత కంటి పరీక్షలు**

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**




మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31 (జనం సాక్షి): హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా ధరించి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్‌లో “ఎరైవ్ అలైవ్ ” కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రైడర్‌తో పాటు పిలియన్ కూడా ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు కేవలం గణాంకాలు కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం, అసావధానం కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని---మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ కుటుంబాలను రక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. తూప్రాన్ డియస్పీ నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు



నారాయణపేట మార్చి31 (జనం సాక్షి): నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో నమ్మిన భక్తుల చింతలు తీరుస్తు, కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతు స్వయంభుగా వెలసిన శ్రీ చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు వెంకోబాచారి నివాసం నుంచి ఉత్సవమూర్తుల పల్లకి సేవ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా మహిళలు నీళ్లు పోస్తు స్వాగతం పలికారు. మేళా తాళాలు భజనసంకీర్తనాలతో పల్లకి సేవ బయలుదేరి చింతలరాయస్వామి దేవాల యం వద్దకు చేరుకుంది. అనంతరం చింతలరాయస్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ, అన్నప్రసాద వితరణ చేశారు. బుధవారం పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఉద్దాల ఉత్సవం, రాత్రికి స్వామివారికి మహారథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, భజన మండలి సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కాషగుడిసెలలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

చేర్యాల (జనంసాక్షి) మార్చి 31 : సాపియా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కాశగుడిసెల గ్రామ సర్పంచ్ ఆసియా బేగం అఖిల్ తెలిపారు. మంగళవారం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సాపియో సంస్థ ఏరియా మేనేజర్ మావురపు సౌజన్యతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల జీవనోపాధి కోసం ఈ శిక్షణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రహీం, సాపియో సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ గద్దెవార్ వంశీ, గొల్లపల్లి రజిత, షేక్ కమాల్, శిక్షకురాలు షాబాన, విద్యార్థులు ఉన్నారు.



# బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుల చేరిక



వెల్దండ మార్చి 31 (:జనంసాక్షి ) : మండల పరిధిలోని సిలోనిబావి తండా గ్రామపంచాయతీకి చెందిన పోచమ్మగడ్డ తండా గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ల సమక్షంలో లచ్చిరామ్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువా కప్పుకుని బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేరుతున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కలిసి పని చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ నాయకులు ఆహ్వానిస్తూ, వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన వారిలో తూకరం నాయిక్, తిమ్య నాయక్, హేమ్లా నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, మల్లేష్, అశోక్, వెంకటేష్ లతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గజగట్ల పల్లిలో వివేకానంద కాలనీలో కరెంటు సిసి రోడ్డు మంజూరు



చిన్న శంకరంపేట మే 31 (జనం సాక్షి )చిన్న శంకరంపేట మండలంలోని గజ గట్లపల్లి గ్రామంలో వివేకానంద కాలనీలో కరెంటు సీసీ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఇట్టి కాలనీకి కరెంటు 25 కెవి ట్రాన్స్ఫార్మర్ పది లక్షల సిసి రోడ్డు మంజూరు చేయడం జరిగింది ఇట్టి కాలనీవాసులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈరోజు రేపు రెండు మూడు రోజుల్లో కరెంట్ ఫిటింగ్ చేసి సిసి రోడ్డు వేయడం జరుగుతుందని నాయకులు అన్నారు.సర్పంచ్ నాగభూషణం,ఉపసర్పంచ్ బర్మల రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి ప్రవీణ్, గిర్మల యాదగిరి నాయకులు ఉండి కొంతమేరకు పనులు చేయించడం జరిగింది. మిగతా పనులు మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేట పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- పేట అల్లాదుర్గం ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్**



పెద్ద శంకరంపేట్. మార్చి 31 (జనం సాక్షి) ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట అల్లాదుర్గం ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి శంకర్ లు అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ లో లైన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో ఆటో డ్రైవర్లు, టు వీలర్ డ్రైవర్లు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటిచూపు సమస్య వల్ల పదిమందికి ఆపరేషన్ గురించి సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని వాటికి అనుగుణంగా మెలగాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను కాపాడుకోవాలి అన్నారు. రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏఎస్ఐ చంద్రమోహన్,పోలీసు సిబ్బంది. గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా పుట్ట రాంరెడ్డి

**- మండల ప్రధాన కార్యదర్శిగా మొక్తాల శేఖర్**



వెల్దండ మార్చి 31 ( జనంసాక్షి ) : మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఎ వి ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమా వేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ కమిటీని ఏర్పా టు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గా పుట్ట రాంరెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కొమ్మగోని వెంకటయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శిగా మొక్తాల శేఖర్ లను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా జోగయ్య,గండి కోట రాజు,రమేష్ గౌడ్, వెంకటయ్య,అధికార ప్రతినిధి గా నిరంజన్ ప్ర చార కార్యదర్శి యాదగిరి,కార్యదర్శులు గా కొండల్,అంజయ్య,హను మంతు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార సంస్థ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ జడ్పీటీసీ విజిత రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం తదితరులు పాల్గొన్నారు.